# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 27 మే, 2026 | పేజీలు :08




**మట్టి మాఫియాతో కుమ్మక్కైన అధికారులనూ వదలం**

4



# పంట కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్ :** ఇచ్చోడ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సేవలపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పంట కొనుగోళ్లతో పాటు సేకరించిన ధాన్యాన్ని గోదాంలకు తరలించే రవాణా ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలన్నారు. తూకాల్లో వ్యత్యాసాలు రాకుండా పారదర్శరంగా కొనుగోళ్లు జరపాలని, రైతులకు చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో మండల ప్రత్యేక అధికారి రామారావు, తహసీల్దార్ ఇమ్రాన్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ జకు పాల్గొన్నారు.



## ఎడపల్లిలో వీధి కుక్కల బీభత్సం

ముగ్గురిపై దాడి, తీవ్ర గాయాలు

భయాందోళనలో గ్రామస్తులు

చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి వినతి

8




# శాస్త్రవేత్తలు నిరంతరం రైతు సంక్షేమం కోసం పాటుపడాలి

### తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/వేములవాడ:** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్ల జిల్లా వేములవాడలో నూతన తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. విశిష్ట అతిథిగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ముఖ్యఅతిథిగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ అధికారి డాక్టర్ యాకాద్రి పాల్గొన్నారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్‌గా డాక్టర్ ఆర్. సాయికుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు నూతన పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయం, నాణ్యమైన విత్తనం, పంటలలో సలహాలు సూచనలు ఇస్తూ శాస్త్రవేత్తలు నిరంతరం రైతు క్షేమం కోసం పాటుపడాలని కోరారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన ఈ రైతు విజ్ఞాన కేంద్రం కొరకు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా అల్దాస్ జానయ్య

తరువాయి 2లో...

## ఎడ్ల బండిపై కార్యాలయానికి సుడా చైర్మన్



2

## కొండగట్టు ఆలయంలో భక్తుల రద్దీ



2

## రైతులు అపోహలు, వదంతులు నమ్మవద్దు

### కలెక్టర్ కుమార్ దీపక్



8

## కొండగట్టు ఆలయంలో భక్తుల రద్దీ

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు అంజన్న ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో భక్తులు కొండపైకి చేరు కొని కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని, బేతలస్వామిని దర్శించు కుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి సుమారు 20 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉప ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్, అరుణ్, అనిల్, లక్ష్మణ్ ప్రసాద్ భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి భక్తులకు ఇలాంటి అసౌ కర్యం కలగకుండా పర్యవేక్షించారు. ఏఈఓ హరిహర్నాథ్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అటవీ అధికారుల క్షేత్రస్థాయి సందర్శన

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** వీర్నపల్లి మండల పరిధిలోని అటవీప్రాంతాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా అటవీ అధికారి ఎస్ సత్యనారాయణ సిబ్బందితో కలిసి మంగ ళవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి అటవీ రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాల అమలును పరిశీలించారు. అలాగే ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వ ర్యంలో చేపడుతున్న భూసార, తేమ సంర క్షణ పనులను తనిఖీ చేసి, పనుల నాణ్యత, పురోగతిపై సమీక్ష నిర్వహిం చారు. పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలలో అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, వన్య ప్రాణుల సంరక్షణను ప్రత్యేక చర్యలు చేపట్టాలని అటవీ సిబ్బందిని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రేంజ్ అధికారి జి నాగేశ్వరరావు, డిప్యూ టీ రేంజ్ అధికారి మోహన్‌లాల్, సెక్షన్ అధికారులు సకారాం, శ్రావణ్ కుమార్, బీట్ అధికారులు కిరణ్, రజిత, సతీష్, తిరుపతి నాయక్, శ్రీకాంత్, అనూష తో పాటు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రైతు గోస బిజెపి భరోసా యాత్ర

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమాన్ని విజయ వంతం చేయగలరని సుల్తానాబాద్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తోపాటు 8 మంది ఎంపీలు, 7 మంది ఎమ్మెల్యేలు, 3 ఎమ్మె ల్సీలతో కూడిన బృందం రైతు గోస బిజెపి భరోసా పేరుతో బస్సు యాత్ర చేస్తూ మధ్యాహ్నం రెండు గంటలకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శి స్తారు అని అన్నారు. ధాన్యం సేకరణలో తీవ్ర జాప్యం దృష్ట్యా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బస్సు యాత్ర చేపట్టడం జరు గుతుంది అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## శాస్త్రవేత్తలు నిరంతరం రైతు సంక్షేమం కోసం పాటుపడాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిరంతరం రైతుల క్షేమం కోసం పాటుపడుతుందని వివరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ సాయి కుమార్ మాట్లాడుతూ ఈ రైతు విజ్ఞానం కేంద్రం ఏర్పాటులో ప్రత్యేక శ్రద్ధ వహించి నిరంతరం రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు సహాయ సహ కారాలు అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంయుక్తంగా ఏర్పాటుచేసిన రైతు సదస్సు వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం సమన్వయకర్తగా వ్యవహరించారు. ఇట్టి రైతు సదస్సు కార్యక్రమంలో ఆత్మ చైర్మన్, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వేములవాడ ఆత్మ చైర్మన్‌గా ముస్కు ముకుంద రెడ్డి, సిరిసిల్ల ఆత్మ చైర్మన్‌గా రాజిరెడ్డి, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరం రాకేష్, సభ్యులు చీకోటి నాగరాజు, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు తోట రాజు, తూమ్ మధు, మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాల యం శాస్త్రవేత్తలు విద్యార్థుల పాల్గొన్నారు.

## ఎడ్ల బండిపై కార్యాలయానికి సుడా చైర్మన్

### పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలపై నిరసన

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ఎడ్ల బండిపై ఇంటి నుంచి సుడా కార్యా లయానికి వెళ్లారు. ఎడ్ల బండి నడుపుకుంటూ వెళ్తూ మార్గం మధ్యలో ఆగుకుంటూ ప్రజలతో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని వివరించారు. సుడా కార్యాలయానికి చేరుకున్న అనంతరం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్లో పాయిజన్ ఇచ్చి నట్లు రోజు రోజుకు పెట్రోల్, డీజిల్ ధరలు పెంతూ సామా న్యుడి జీవితంపై తీవ్ర భారం మోపుతుందని దీంతో అన్నిం టిపై ప్రభావం పడి ధరలు పెరుగుతాయని మండిపడ్డారు. వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని లేక పోతే వాహనాలలో తిరిగే పరిస్థితి లేదని అందుకే ఎడ్ల బండిపై ఆఫీసుకు వచ్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మల్లిఖార్జున రాజేందర పర్వతం మల్లేశం, జగన్ రెడ్డి, గుండటి శ్రీనివాస్ రెడ్డి, పిట్టల రవీందర్, సుద ర్శన్, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాంపెల్లి కీర్తి కుమార గడ మల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి తోడు దొంగలు

### బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల :** కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు తోడు దొంగలని మాజీమంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను పక్కదోవ పట్టలని కాంగ్రెస్ పార్టీ పెట్రోల్ డీజిల్ అంటూ ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కెసిఆర్ సూచనలకు అను గుణంగా సభ్యత్వ నమోదు చేపడుతున్నామన్నారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, పార్టీ బలోపేతం కోసం కృషి చేసే ప్రతి ఒక్కరిని సభ్యత్వ నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యులు, జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, సమన్వయ కర్త, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్, మాజీ మున్సి పల్ ఛైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి, దేవేందర్ రెడ్డి ఉన్నారు.

## త్వరితగతిన కొనుగోళ్ళు పూర్తయ్యేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** హమాలీల సంఖ్యను పెంచి, ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ త్వరితగతిన పూర్త య్యేలా పర్యవేక్షణ చేయాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సరిపడా సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయా లని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, సేకరించిన ధాన్యం మిల్లులు, గోదాంలకు తరలించి అన్ లోడింగ్ వేగవంతం చేసి నిల్వ చేయడం, ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తది తర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫ రాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మంగ ళవారం ఉదయం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. లక్ష్యా నికి అనుగుణంగా ధాన్యం సేకరణ, మిల్లుల్లో అన్ లోడింగ్ పై కలెక్టర్ ఆరా తీశారు. మిల్లుల వారీగా ఎంతవరకు ధాన్యం అన్ లోడింగ్ చేశారో వివరాలు అడిగి, హమాలీల సంఖ్య పెంచుకునేలా యజమానులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. రోజూ వారీగా కొనుగోళ్ళ శాతం పెంచి, సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. తూకం వేసి ఉన్న ధాన్యం బస్తా లను తరలించేందుకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు.

## మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మాదక ద్రవ్యాల వినియో గాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖల సమ న్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు. జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలె క్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివా రణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించ కుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్ర యాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానా స్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్సైజ్ అధికారి శ్రీనివాస రావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మికశాఖ అధికారి నజీ ర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

## టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా డా.చంద్రశేఖర్



**ప్రజాపక్షం/పెగడపల్లి :** పెగడపల్లి మండల కేంద్రా నికి చెందిన డాక్టర్ కొల పురి చంద్రశేఖర్ తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితు లయ్యారు. రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ నియా మకం జరిగింది. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "జై భీమ్ – జై సంవిధాన్ – జై కాంగ్రెస్" సమావే శంలో ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేందర్ పాల్ గౌతమ్ చేతుల మీదుగా చంద్రశేఖర్ ఈ నియామక పత్రాన్ని అందుకు న్నారు.ఈ సందర్భంగా డా.కొలపురి చంద్రశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతలను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారా యణ నాయకత్వంలో తెలంగాణలో ఎస్సీ విభాగాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. తన నియా మకానికి సహకరించిన రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అద్లూరి లక్ష్మణ్‌కుమార్‌లకు, ఏఐసీసీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ కొప్పుల రాజుకు, ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగిరిగారి ప్రీతమ్, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. డా.చంద్రశేఖర్ రాష్ట్ర స్థాయి పదవిని దక్కించుకోవడం పట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు, యువకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## అనధికారిక లే-అవుట్లపై మెట్‌పల్లి మున్సిపాలిటీ హెచ్చరిక

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని హను మాన్ నగర్, బచ్చన్ స్కూల్ పరిసర ప్రాంతాలు అలాగే 8వ, 9వ వార్డుల్లో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లను మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పరిశీ లించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా ఎలాంటి లేఅవుట్లు లేదా ప్లాట్లు ఏర్పాటు చేయరాదని పట్టణ ప్రజలకు సూచించారు. మున్సి పాలిటీ అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్లలో ప్లాట్లు కొను గోలు చేస్తే నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని స్పష్టం చేశారు. అలాగే అలాంటి ప్రాంతాలకు మున్సిపాలిటీ తరఫున ఎలాంటి మౌలిక సదుపాయాలు కూడా కల్పించబడవని తెలిపారు. అందువల్ల ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించి, మున్సిపల్ అనుమతి పొందిన లేఅవుట్లలో మాత్రమే ప్లాట్లు కొనుగోలు చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు తనిఖీలు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మత్తుపదార్థముల విక్రయాలు, రవా ణాపై కఠిన చర్యలు తప్పవని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట పోలీసు అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వ హించారు. మంగళవారం కిరాణాషాపులు, సూపర్ మార్కెట్లలో డాగ్ స్క్వాడ్‌తో విస్తృతంగా తనిఖీలు చశారు మత్తుపదార్థములు వినియోగంపై పోలీసులు వస్తువులను ,బ్యాగులను పరిశీలించారు. ప్రజల సహకారంతో గంజాయి విక్రయం అమ్ముతున్న వ్యక్తులపై నిరంతర నిఘా చేపడుతున్నామని ఎస్సై రాహుల్‌రెడ్డి అన్నారు. ఎవ రైన గంజాయి, మత్తుపదార్థముల నిర్మూలనపై భద్రత మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు మీడియాతో వెల్ల డించారు. ఎవరైన మత్తుపదార్థములు అమ్మినా సమాచారం ఇవ్వా లని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## 5వ రోజుకు ఐకెపి వివోఏల సమ్మె

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** వీర్నపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఐకేపీ వివోఏ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిర వధిక సమ్మె మంగళవారంతో 5వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా వివోఏలు తమ సమస్యలను పరిష్కరించాలని మంగళ వారం స్థానిక తహసీల్దార్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివోఏ లకు కనీస వేతనం 20వేలు చెల్లించాలని, ఆరోగ్య భీమా భద్రత కల్పించాలని, 58 జీవోను సవరించాలని, ట్యాబులు, ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు న్యాత స్వప్న, జయశీల, రాధ, సుమలత, హరిత, జ్యోత్స్న, రాధ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్‌పై వేటు వేయడం సరికాదు

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేటు వేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి అన్నారు.మంగళవారం డ్రైవర్ అశోక్ ను పరామర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని ప్రతి సామాన్య ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఇలా ప్రశ్నించిన ప్రతి వారిని ఇబ్బందులకు గురి చేయడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే డ్రైవర్ అశోక్ ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే విషయం తెలుసుకున్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ స్థానిక నాయకుల సహకారంతో డ్రైవర్ అశోక్‌తో సెల్‌ఫోన్ ద్వారా మాట్లాడారు. పరిస్థితిపై పరిశీలన జరిపారు. పార్టీ తరపున, వ్యక్తిగతంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని,తమ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే డ్రైవర్ అశోక్



ఉద్యోగాన్ని రెగ్యులరైజ్ చేస్తామని పేర్కొన్నారు. ధైర్యంగా ఉండాలని,తాము అండగా ఉంటామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల్ మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్,సుంచు సురేష్,శ్రీపతి రమేష్, పవన్ సింగ్, ఇట్యాల రాము, సిరిపురం శ్రీనివా స్ గట్టుపల్లి జ్ఞానేశ్వర్, కాసేట్టి తిరుపతి,శివ, ప్రకాష్ మరియు తదితరులు పాల్గొన్నారు.సస్పెండ్ చేసిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలిజగిత్యాల లో మొన్న కాంగ్రెస్ నాయకులు పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై ధర్నా చేస్తున్న సమయంలో ము ందు వడ్లు కొనుగోలు చేయాలని చెప్పిన డ్రైవర్ అశోక్ ను సస్పెండ్ చేయడం దారుణమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు పేర్కొన్నారు.అశోక్ విధుల్లోకి తీసుకోవాలని జగిత్యాల ఆర్ టి సి డిపో మేనేజర్ ను జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ లు కలిసి డ్రైవర్ అశోక్ ను సస్పె ండ్ చేయడం చాలా బాధాకరమని అతని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు.డ్రైవర్ అశోక్ బిఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని అన్నారు.అశోక్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## ఇసుక అక్రమ దందా ఆగేదెలా

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గోదావరి, వాగులలో ఇసుక నిలువలు భారీగా మోహరించి ఉండటంతో అదునుగా భావించిన ఇసుక మాఫియా రోజురోజుకు కొత్త తొక్కుతూ తమకు అడ్డే లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్లలో విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న అధికారులు మాత్రం తమ కెందుకులే అన్నట్టుగా మమ అనిపిస్తున్నారు. గోదావరి, సమీపంలో కుప్పలు కుప్పలుగా కోసి పదుల సంఖ్యల ట్రాక్టర్లలో రాత్రి పగలు తేడా లేకుండా అధికారుల కళ్ళ ముందే తరలిస్తూ అక్రమాలకు పదుతున్న కనీస పట్టింపే లేనట్లు చోద్యం చూస్తునా న్రు సంబంధిత అధికారులు. ఇలా అక్రమంగా నడిచే ఇసుక వ్యాపారంపై రెవిన్యూ, పోలీస్ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా

**ప్రజాపక్షం/రాయికల్:** మైతాపూర్ గ్రామంలో పని చేసే పంచాయతీ కార్మికుల సంక్షేమం కొరకు సొంత డబ్బుల తో 8 మంది గ్రామ పంచాయతీ కార్మికులకు తలా 5 లక్షల రూపాయల ప్రమాద భీమా పాలసీని మంగళవారం గ్రామం సర్పంచ్ తలారి నాగమణి చేయించి సబ్బులు,సర్ఫు మరియు కొబ్బరి నూనె వంటి వస్తువులతో పాటు ప్రమాద భీమా పాలసీ బాండ్ లను రాయికల్ ఎంపీడీఓ చిరంజీవి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగమణి రాజేష్,వార్డ్ సభ్యులు బొమ్మెన ప్రమీల నారాయణ ,లింగంపల్లి లక్ష్మ ణ్, నేమిల్ల లత స్వామి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేణు పాల్గొన్నారు .

## వైభవంగా బోనాల పండుగ

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలో మంగళవారం ఎల్లమ్మ పట్నాల సందర్భంగా బోనాల పండుగను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇంటికో బోనంతో మహిళలు తరలి వచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఓడి బియ్యం పోసి మొక్కలు చెల్లించారు.పోతూ రాజులు, బైండ్ల పూజారుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి..ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్ ,కోశాధికారి బండి ప్రవీణ్, కమిటీ సభ్యులు,తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అవగాహన



**ప్రజాపక్షం/పెగడపల్లి :** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మద్దులపల్లి, రాజారాంపల్లి గ్రామాల్లో బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ గంగాధర్ గ్రామస్థులకు, విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టం 2006, పోక్సో చట్టం 2012 మరియు మా దకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ గంగాధర్ మాట్లాడుతూ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి, 21 సంవత్సరాల లోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, దీనికి కారణమైన వారికి కఠిన శిక్షలు పడతాయ ని హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల ఆగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బాలబాలికల రక్షణ మరియు అత్యవసర సంరక్షణ కొరకు 24 గంటలు ఉచితంగా పనిచేసే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మరియు పోలీస్ హెల్ప్ లైన్ 100 సౌకర్యాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. విద్యార్థులు మత్తు పదార్థాల వంటి తప్పుడు ఆకర్ష ణలకు లోనుకాకుండా, ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు . అనంతరం గ్రామంలో బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వెల్మ బలరాం రెడ్డి, ఇస్లావత్ రమేష్ నాయక్, ఉప సర్పంచ్లు తిరుపతి, మహేందర్, ఐసీడీఎస్ ఏసీడీపీఓ అరవింద, సూపర్వైజర్ మహేశ్వరి, సుభద్ర, అంగన్‌వాడీ టీచర్లు దొంతుల శోభ, శైలజ, పద్మ, జీపీఓ గంగయ్యతో పాటు గ్రా మాల ప్రజలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ శ్రేణుల పరామర్శ



**ప్రజాపక్షం/పెగడపల్లి :** సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదేశాల మేరకు పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి నేతృత్వంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో అకాల మరణం చెందిన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. నందగిరి గ్రామానికి చెందిన ఎండి గౌస్, మాల వెంకటయ్య, ఏడుమోటలపల్లె గ్రామానికి చెందిన బాలు నాయక్ తండ్రి అకాల మరణం చెందడంతో వారి నివాసాలకు వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, నందగిరి సర్పంచ్లు దానాల రజిత సురేష్, సంధి రాజమణి మల్లారెడ్డి,మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి, ఇస్లావత్ రమేష్ నాయక్, మోకెనపెల్లి గోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాట్ల వి జయ భాస్కర్, ఉపాధ్యక్షులు నగవత్ తిరుపతి నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ పాల్గొన్నారు. ఉప సర్పంచ్ శేఖర్, ఎస్టీ సెల్ నాయకులు మాజీ సర్పంచ్ ఇస్లా వత్ రవి నాయక్, మాజీ ఎంపీటీసీ మందపెల్లి అంజ య్య, నాయకులు సుంకరి రవి, సత్యనారాయణ రెడ్డి, గర్వందుల సతీష్, రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీలుగ విత్తనాల పంపిణీ ప్రారంభం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగును ప్రోత్సహించేందుకు జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం పరపతి కార్యాలయం వద్ద విండో చైర్మన్ జిల్లాల పవన్, వ్యవసాయ మార్కెట్ క మిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి తో క లిసి అధికారులు ప్రారంభించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ జీలుగాతో పాటు పోషకాల లభ్యత మెరుగుపడుతుందని ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వి నోద్, సీఈఓ మంత్రి సతీష్, రైతులు నేమూరి సత్యనారాయణ,ఏలేటి చిన్నారెడ్డి, రైతులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయంలో రూ.85 వేలకుపైగా ఆదాయం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవలు, హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.తేదీ 26 052026న వివిధ సేవా టికెట్ల ద్వారా రూ.72,550 ఆదాయం సమకూరగా, హుండీ ద్వారా రూ.12,562 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. మొత్తం కలిపి రూ.85,112 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. అదనంగా మిశ్రమ వెండి 000035000 గ్రాములు లభించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, గుంటుక శివ కేశవ్, మృత నర్సవ్వ పాల్గొన్నారు. అలాగే మెట్‌పల్లి పోలీస్ శాఖ అధికారులు భక్తులకు, ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించారు.అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహణ చేపట్టినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే. కాంతారెడ్డి తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన డిఈ

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా డిఈ సత్యనారాయణ పరిశీలించారు. లబ్దిదారులు జూన్ 2వతేది నాటికి తమ ఇళ్ల నిర్మాణాలను వంద శాతం పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అధికారులు నిర్దేశించిన గడువులోగా ఇళ్లను పూర్తి చేసుకోవాలని వారు కోరారు. ఈ పరిశీలనలో సర్పంచ్ కొలపాక రాధ రాజు, హౌసింగ్ ఏఈ అనూష, ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, పంచాయతీ సెక్రటరీ తిరుపతి తదితరులు ఉన్నారు.

## పిహెచ్‌సిలో టిబి ఎక్స్‌రే టెస్ట్ క్యాంప్

**ప్రజాపక్షం/సారంగాపూర్:** టిబి ముక్త్ భారత్ 100 డేస్ ప్రోగ్రామ్ లో భాగంగా ఎక్స్ రే క్యాంప్ డిప్యూటీ డిఎంహెచ్‌వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సారంగాపూర్ పిహెచ్‌సిలో నిర్వహించారు. రెండు మండలాల ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి టిబి ఎక్స్ రే టెస్ట్ చేయించుకోవడం జరిగింది. 31 మందికి టెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రాధా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని వారం రోజుల దగ్గు ఉన్నట్లయితే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, పాల్గొన్నారు.

## ధాన్యాన్ని మిల్లులకు పూర్తిగా తరలింపు

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం మానాల గ్రామం లో వంద శాతం వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు సర్పంచ్ బల్మూరి పాపారావు తెలిపారు.ఆయన మాట్లాడుతూ సహకార సంఘము ఆధ్వర్యంలో నిర్వహించినకొనుగోలు కేంద్రం లోని వరి ధాన్యం ను 61,లారీల లోడ్ లనుపూర్తిగా రైస్ మిల్లు లకు తరలించినట్లు వివరించారు. మల్యాల మండలం లో అధిక వరి దాన్యం పండించి అతి తొందరగా కొనుగోలు పూర్తి చేసినరెండవ గ్రామంగా గుర్తింపు పొందినట్లు ఆయన తెలిపారు. సకాలంలో వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేయటానికి సహకరించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,తహసీల్దార్ లకుసహకార సంఘము అధికారులకు,వ్యవసాయ శాఖ అధికారులకు,సంబంధిత అధికారులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేసినట్లు మానాల సర్పంచ్ తెలిపారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో హోమాలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఉత్తర నక్షత్రంఅయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మంగళవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రి నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా జరిపారు, ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి అభిషేకం, పడి పూజ, హోమాలు పూజారులు గూడ రమేష్ శర్మ, సాయినాథ్ శర్మలు ఘనంగా నిర్వహించారు, ఆలయ నిర్వాహకులు మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ సాయిరీ పద్మ దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు , పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలుస్వీకరించారు. ఈ కార్యక్రమం లో మిట్టపెల్లి మురళి గురుస్వామి,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, డీలర్ మెరుగు వెంకటేష్ ,పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్,తుమ్మ రాములు,గుండ మురళి, ఉస్తేం రవి గురుస్వామి పలువురు పాల్గొన్నారు.

## ఓసిపి-2 ప్రాజెక్టు మేనేజర్‌కు ఎఐటియూసీ వినతి

**ప్రజాపక్షం/రామగిరి:** మంగళవారం ఓసిపి 2 లో ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వలన సింగరేణి కార్మికులకు ఎండ వడగలులు తాకి అనారోగ్య పాలవుతున్నారని విధుల సమయాన్ని మార్చాలని ఓసిపి 2 పిట్ సెక్రటరీ ఎం. సురేష్, బి డబ్ల్యు ఎస్ పిట్ సెక్రటరీ అమరగొండ పోషం ఆధ్వర్యంలో షిఫ్ట్ టైమింగ్స్ మార్చ గలరని మేనేజర్ కువినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి అర్జీ 3బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్సి రెడ్డిఈ కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు,షిఫ్ట్ సెక్రటరీలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు,సేఫ్టీ కమిటీ,యూనియన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించండి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని మంచిరామి గ్రామంలో నెల కొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ ఈ సర్పంచ్ ఉప్పు లక్ష్మి , రిటైర్డ్ ఐపీఎస్ ఉప్పు తిరుపతి కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ప్రధానంగా మంచినీటి వసతి కోసం ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాద భరితంగా మారిందని మూగజీవాల మరణానికి కారణం అవుతుందని దానిని వెంటనే షిఫ్టింగ్ చేయాలని కోరారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి స్మశాన వాటిక వరకు కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామపంచాయతీ కార్యాలయం వద్దచిన్న ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు,కురుమళ్ళవాడలో లెవెన్ కె షిఫ్టింగ్ చేయాలని వారు కోరారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి,అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# కార్మికులను వేధిస్తున్న అదనపు కమిషనర్

### మున్సిపల్ ఆఫీస్ ఎదుట కార్మికులు ధర్నా




**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో శానిటేషన్ కార్మికులను వేధిస్తున్న శానిటేషన్ విభాగం బాధ్యతలు చూస్తున్న అడిషనల్ కమీషనర్ సువార్తను సస్పెండ్ చేయాలని సిఐటియూ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ నియమ నిబంధనలకు విరుద్ధంగా కార్మికులను తన సొంత అవసరాలకు ఇండ్లల్లో పనులు చేపించుకుంటూ కార్మికులను మానసిక ఇబ్బందులకు గురిచేస్తుందని, ఈనెల 22న తన ఇంట్లో దొంగతనం చేసిందని శానిటేషన్ కార్మికురాలిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.. చేయని దొంగతనాన్ని ఆపాదించి పోలీసులతో కొట్టించిన అడిషనల్ కమిషనర్ సువార్తను వెంటనే సస్పెండ్ చేయాలని, కార్మికురాలు కుటుంబాన్ని ఆదుకోవాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం సిఐటియూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగర పాలక సంస్థ నుండీ జీతాలు తీసుకుంటూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్స్ ఇండల్లో పని పనులు చెయ్యకుండా ప్రజల సొమ్ము కొంతమంది కొరకు దుర్వినియోగం కాకుండా డివిజన్‌ల్లో తగినంత సిబ్బంది కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత గల అధికారి తానే నిభందనలుకి వ్యతిరేకంగా కార్మికులను తన ఇంట్లో పనికి పెట్టుకొని వారితో వెట్టిచాకిరీ చేపించుకోవటమే కాకుండా దొంగతనం నేపం నెట్టి పోలీస్‌స్టేషన్లో చిత్ర హింసలు, థర్డ్ డిగ్రీ చేయించిన అధికారి వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఈ ఘటనకి బాధ్యులయిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, జిల్లా అధ్యక్షులు కవ్వంపెల్లి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపెల్లి పోచయ్య, నగర అధ్యక్షులు మల్లేశమ్, ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుంధర్, బిఆర్‌టియు అనుబంధ యూనియన్ నాయకులు నగర అధ్యక్షులు గద్దమ్ సంపత్, డైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పొన్నమ్ లింగయ్య, నాయకులు పార్నది ఎల్లయ్య, మాతంగి లక్ష్మణ్ స్వామి చంద్రకళ దాట్ల పద్మ రాయమల్లు జగన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అకాడమీల పేరుతో అక్రమ ఇంటర్ అడ్మిషన్లు




ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

**ప్రజాపక్షం/కరీంనగర్ :** అకాడమీల పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా చట్టవిరుద్ధంగా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు జరుపుతున్న విద్యాసంస్థలను తక్షణమే మూసివేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) సుధాకర్‌కు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో ఇంటర్మీడియట్ బోర్డు అనుమతి లేకుండానే కొన్ని కోచింగ్ అకాడమీలు యథేచ్ఛగా అడ్మిషన్లు సాగిస్తున్నాయని మండిపడ్డారు. ముఖ్యంగా ఆకాష్, బన్సాల్, రాంక్ ఫోర్డ్ వంటి అకాడమీలకు ఎలాంటి ఇంటర్మీడియట్ కళాశాల అనుమతులు లేవని, అయినప్పటికీ, తల్లిదండ్రులకు మాయమాటలు చెబుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అకాడమీలను ముట్టడిస్తామని, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఆవసంపల్లి వినయ్, సహాయ కార్యదర్శి దుర్గం భోగేశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ సన్నీ అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 వేల కనీస వేతనం ఇవ్వాలని విఒఏల నిరసన

**ప్రజాపక్షం/వీణవంక :** వీణవంక మండలంలోని జీవన జ్యోతి మహిళా సమైఖ్య మండలి కార్యాలయం ఎదుట మహిళలు చెవిలో పువ్వులు పెట్టుకొని మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. సమైఖ్య అధ్యక్షురాలు నరహరి శ్రీలత అర్చన లావణ్య మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ప్రతి నిత్యం పని భారమైనప్పటికీ సేవలందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ.20 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె కోసం ముందస్తు అనుమతి కోసం ఎఐ తిరుపతికి వినతి పత్రం అందజేశారు.

# మట్టిమాఫియాతో కుమ్మక్కైన అధికారులనూ వదలం

### జిల్లాలో మట్టిమాఫియా రాజ్యమేలుతోంది

### చెరువులకు గండ్లుపెట్టి మరీ దోపిడి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** మట్టిమాఫియాతో కుమ్మక్కై రూ.కోట్ల అవినీతికి పాల్పడుతున్న ప్రజాప్రతినిధులతో సహా ప్రభుత్వ అధికారులను ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తేలేదని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇరువురు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కనుసన్నుల్లోనే మట్టిమాఫియా తమదందాను యధేచ్ఛగా కొనసాగిస్తోందని తెలిపారు. మట్టి, ఇసుక మాఫియాకు ఎమ్మెల్యే డాన్‌గా వ్యవహరిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో ఎన్ని చెరువులకు పూడికతీత తవ్వకాలు, ఎంత మట్టి తవ్వడానికి, ఎలా తవ్వడానికి అనుమతులిచ్చారో అధికారులెవరి దగ్గరా సరైన సమాచారం లేదని మండిపడ్డారు. మట్టితవ్వకాలను అసలు ఏశాఖ పర్యవేక్షిస్తుందో కూడా తెలియని అయోమయ పరిస్తితిని కలెక్టర్ సృష్టించారని ఆరోపించారు.



**లోకల్ వేబిల్లులతో మోసం.. :**మట్టిని తరలిస్తున్న లారీల వద్ద లోకల్ వేబిల్లులు మాత్రమే ఉన్నాయని, అయినప్పటికి జిల్లా సరిహద్దులు దాటి మట్టి తరలివెళ్ళిపోతున్నదని సంజీవరెడ్డి, సురేష్ రెడ్డి స్పష్టం చేశారు. మట్టిద్వారా సమకూరే ఆదాయాన్ని గ్రామానికి 25శాతం, మండలానికి 50శాతం మిగతాది జిల్లా పరిషతుకు కేటాయించాల్సి ఉన్నా, నిధులు సంబంధిత ఖాతాల్లో జమకాకుండా పక్కదారి పట్టాయని తెలిపారు.

**చెరువులకు గండ్లుపెట్టిమరీ..:** జిల్లాలో మట్టి మాఫియా రాజ్యమేళుతోందని చెరువులకు, కుంటలకు గండ్లుపెట్టి మరీ మట్టిని అక్రమంగా అమ్ముకుంటూ రైతుల కంట కన్నీటికి కారణమవుతున్నారని ఇరువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిమితికి మించి మట్టిని తరలిస్తున్నా సంభందిత శాఖాధికారులు గానీ, పోలీసు యంత్రాంగం చూసీచూడనట్టు వ్యవహరించడం పట్ల అభ్యంతరం తెలిపారు.

**వాటాలు పంచుకున్న తోడుదొంగలు..:**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి, ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరమణారావు ఇద్దరూ తోడుదొంగలని గతంలో మట్టి, ఇసుక అక్రమాలపై తొడలుకొట్టిన ఇద్దరూ ఇప్పుడు వాటాలు పంచుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. వాటాల్లో తేడాలు రావడంతోనే ఒకరిపై ఒకరు బహిరంగంగా తిట్టుకుంటున్నరని వివరించారు. దొంగలు ఊళ్ళు పంచుకున్నట్టు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మట్టిని పంచుకున్నారని ఎద్దేవా చేశారు. అధికారులు సీజ్ చేసిన లారీల వివరాలను ప్రజలకు తెలిపాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు, ప్రజలకు అండగా బిజెపి భారీ ఉద్యమాలకు తెర్లేపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి కోమల్ల మహేష్, ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్, కార్యదర్శి శివంగారి సతీష్ కుమార్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, బిజెపి నేత బెజ్జంకి దిలీప్ కుమార్, రామగిరి అఖిల్, బొడ్డుపల్లి కుమార్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే సత్యం

**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా మంత్రి మహేందర్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్ రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిలుస్తారని అన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గంగాధర మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మే 31 వరకు ఉపకార వేతనాలు దరఖాస్తు గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఉపకార వేతనాలు దరఖాస్తు గడువు మే 31, 2026 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మండల. రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ, విద్యార్థిని, విద్యార్థులు, 2025 2026 సంవత్సరానికి ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలకు దరఖాస్తులు గడువు పొడగిస్తున్నట్లు కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని, మరిన్ని వివరాల కొరకు 8790153484 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షలలో ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** పెద్దపల్లి అమర్‌నగర్‌లోని గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు ఎడుహంట్ ఒలంపియాడ్స్, విశాఖపట్నం వారి సౌత్ ఇండియా శ్రీనివాస రామానుజం మాథ్స్ ఓలంపియడ్(ఎస్ఆరఎమ్ఓ) మరియు కలాం సైన్స్ ఓలంపియాడ్ పోటీ పరీక్ష లలో పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ పరీక్షలలో విశేషా ప్రతిభ చూపించినారు.ఇటీవల ప్రకటించిన సెకండ్ లెవెల్ ఫలితాలలో 300కు పైగా పాఠశాలల విద్యార్థులతో పోటీ పడుతూ గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.4వ తరగతి విద్యార్థిని యు. అమూల్య యోగా మరియు 7వ తరగతి విద్యార్థిని బి. నిశ్చిత సౌత్ ఇండియా లెవెల్ లో రెండవ ర్యాంక్ సాధించి సిల్వర్ మెడల్స్ సాధించారు.అలాగే 3వ తరగతి విద్యార్థి పి. అశ్వంత్ మరియు 4వ తరగతి విద్యార్థిని హను శ్రీ సౌత్ ఇండియా లెవెల్ థర్డ్ ర్యాంక్ సాధించి,బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు.ఎ. ఆధ్యా 6 క్లాస్ విద్యార్థిని మాట్లాడుతూ తన అభిప్రాయం తెలిపారు.విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలి

**ప్రజాపక్షం/ముత్తారం :**గ్రామాల్లో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని ముత్తారం మండలం హరిపురం గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి పిలుపునిచ్చారు. హరిపురం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చట్టప్రకారం వివాహం చేసుకోవడానికి యువతులకు 18 సంవత్సరాలు, యువకులకు 21 సంవత్సరాలు నిండి ఉండాలని స్పష్టం చేశారు. వయోపరిమితి తీరకుండా పెళ్లిళ్లు చేస్తే తల్లిదండ్రులతో పాటు, ఆ వివాహానికి కారణమైన గ్రామ పెద్దలపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని సర్పంచ్ హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే అనర్థాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి, అంగన్వాడీ టీచర్ శ్రీపెల్లి సరోజన, రాధమ్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వివోఏల వినతి



ప్రజాపక్షం / మానకొండూర్ : ఐకేపీ వివో ఏల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవార ం మానకొండూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ విజయ్ కుమార్ కు వినతిపత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల ఐకేపీ వివోఏల సంఘం అధ్యక్షురాలు ఎరు కల పద్మ మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 18 నుంచి శాంతియుతు ంగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల మానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా ప్రతి విఓ ఏకు రూ.20 వేల కనీస వేతనం చెల్లించా లని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పిం చాలన్నారు. అర్హులైన వివోఏలకు పదోన్నతి కల్పించాలని, 58 జీవోను సవరించాలని, రూ.20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించా లని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కె.కవిత, కార్యదర్శి పి.స ృప్న, కోశాధికారి ఎస్.లక్ష్మీ, సహాయక కార్యదర్శి కె.రేణుక, క్లస్టర్ ఇంచార్జి వి.స రిత, వివోఏలు పాల్గొన్నారు.

## బాల్య వివాహం చట్టరీత్యా నేరం



ప్రజాపక్షం / మానకొండూర్ : బాల్య వివా హం చట్టరీత్యా నేరమని ఎవరైనా అందుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జి ల్లా సంక్షేమ అధికారి సరస్వతి పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో భాగంగా మంగ ళవారం మానకొండూర్ మండలం అనా ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా వారోత్సవా లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బా ల్య వివాహరహిత తెలంగాణ, బాల్య వివా హం బతుకు ఆగం అనే అంశంపై అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయరాదని , బాలికల చదువు భవిష్యత్ కోసం ప్రతి ఒక్క రూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాల వల్ల ఆరోగ్యంతోపాటు చదవు, జీవితం దెబ్బ తింటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొట్ల స్వ రూప కిషన్, టిడిపిఒ శ్రీలత, సూపర్వైజర్ రమాదేవి, చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత జిల్లా మహిళా సాధికారత కేంద్రం కవిత, సఖి వన్ స్టాప్ సెంటర్ సంగీత, అం గన్వాడీ టీచర్లు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ సస్పెన్షన్‌పై రైతు ఐక్యవేదిక ఆగ్రహం

### రైతుల బాధలు చెప్పినందుకే చర్యలు తీసుకోవడం హేయం



ప్రజాపక్షం /మెట్‌పల్లి : జగిత్యాలలో రైతుల సమస్యలపై మాట్లాడిన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై సస్పెన్షన్ విధించడాన్ని జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక తీవ్రంగా ఖండించింది. రైతుల పట్ల ఆర్టీసీ డ్రైవర్‌కు ఉన్న సోయి ప్రభుత్వ అధికా రులకు, నాయకులకు లేకపోవడం శోచనీయమని విమ ర్శించింది.డ్రైవర్ ఎవరినీ, ఏ రాజకీయ పార్టీని ఉద్దేశించి మాట్లాడలేదని, కేవలం రైతుల బాధను చూసి తన ఆవేద నను వ్యక్తం చేశాడని పేర్కొంది.ప్రతిరోజూ గ్రామాలు తిరు గుతూ రైతుల సమస్యలను ప్రత్యక్షంగా చూస్తున్న ఆయన మనసు చలించి మాట్లాడితే, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపు చ్చుకునేందుకు ఆయనపై చర్యలు తీసుకోవడం పూర్తిగా హేయమైన చర్య అని రైతు ఐక్యవేదిక ఆరోపించింది.రైతు కల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాబోయే రెండు మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున వెంటనే ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసింది.అలాగే ఆర్టీసీ డ్రైవర్‌పై విధించిన సస్పె న్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని, రైతుల పట్ల ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే పెండింగ్‌లో ఉన్న వడ్ల కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా రైతు ఐక్యవే దిక కోరింది.

## రోడ్లపై పశువులను వదిలితే కఠిన చర్యలు

### ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి



ప్రజాపక్షం/ధర్మపురి : పశువులను రోడ్లపై ఒంటరిగా వది లితే సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ధర్మపురి సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి, ఎస్సై గురుక మహేష్ తెలిపారు.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనలతో సీఐ,ఎస్సైల ఆధ్వర్యంలో మంగళవారం పట్ట ణంలో రోడ్లపై ఒంటరిగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బం దులు కలిగిస్తున్న నాలుగు ఆవులను మున్సిపల్ సిబ్బంది సహాయంతో పట్టుకుని గోశాలకు తరలించారు.ఈ సంద ర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రతకు భంగం కలిగించే విధంగా యజమానులు తమ పశువులను రోడ్లపై వదిలేయడం తీవ్రమైన నిర్లక్ష్యంగా గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజలను వాహనదారులను తీవ్రంగా ఇబ్బందులు పెట్టే ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇకపై రోడ్లపై ఎవరూ తోడు లేకుండా పశువులు కనిపించినట్లైతే వాటిని స్వాధీనం చేసు కుని గోశాలకు తరలించి సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పశువుల యజ మానులు పోలీసులకు,మున్సిపల్ అధికారులకు సహక రించి ట్రాఫిక్,శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వా మ్యులు కావాలని సీఐ,ఎస్సైలు కోరారు.

## అనుమతి లేని పాఠశాలల,కళాశాలల పేర్లు బహిర్గతం చేయాలి



ప్రజాపక్షం/కరీంనగర్:కరీంనగర్ జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలలు,కళాశాలల పేర్లు బహిర్గతం చేయాలని, అనుమతి లేని పాఠశాలలకు కళా శాలలకు అధికారులు వత్తాసు పలుకుతు న్నారని, అనుమతి లేని, అధిక ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ విద్యా సంస్థలపై దాడులు చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శి రామారావు వెంకటేష్, మచ్చ రమేష్ ఒక ప్రకటనలో హెచ్చరించా రు. జిల్లాలోని గుర్తింపు లేని పాఠశా లలు,కళాశాలల వివరాలను బహిర్గతం చేయాలని, అనుమతి ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, అడ్మిషన్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, బుక్స్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, ఇలా అనేక రకాల పేర్లతో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు ప్రైవేట్ విద్యా సంస్థల తనిఖీలు చేయకుండా ఫీజుల వివ రాలు తెలుసుకోకుండా వారి దోపిడీకి సహకరిస్తున్నారని, ఒక బ్రాంచ్ కి అను మతి ఉంటే అనేక రకాల బ్రాంచులతో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారిని, కరీంనగర్ జిల్లాలో అనుమతిలేని, ఇష్టారా జ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థ లపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహి స్తామని, అవసరమైతే ప్రత్యక్ష దాడులు చేస్తామని వెంక టేష్ ,రమేష్ హెచ్చరించారు.

## పంట అవశేషాలను కాల్చవద్దు..

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్: పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశే షాలను కాల్చవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీని వాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో వరి పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నా యని తెలిపారు. పంట అవశేషాలను కాల్చినపుడు కార్బన్ మోనాక్సైడ్ (CO), కార్బన్ డయాక్సైడ్ ($CO_2$), నైట్రోజన్ డయాక్సైడ్, ($NO_2$), సల్ఫర్ డయాక్సైడ్ ($SO_2$) వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు.అలాగే, పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని , దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు.పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిం చారు.ఈ నేపథ్యంలో రైతులు పంట అవశేషాలను కాల్చ కుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నా యాలను అవలంబించాలని సూచించారు.జిల్లాలో పంట అవశేషాల దహనాన్ని నిరోధించేందుకు ప్రత్యేక బృందా లను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపడుతు న్నామని, వారి పై చట్టపరమైన చర్యలు వ్యవసాయ శాఖ అధికారి స్పష్టం చేశారు.రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, శాశ్వత వ్యవసాయ పద్ధ తులను అనుసరించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



ప్రజాపక్షం /మెట్‌పల్లి :మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగ ళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మెట్‌పల్లి ము న్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సి లర్లతో కలిసి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులకూ చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళా సా ధికారతకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పే ర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, అన్ని పార్టీల కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది,మహిళా స ంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో విద్యుత్ అంతరాయం

ప్రజాపక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాం పూర్ 33 కెవి ఉప కేంద్రం పరిధిలో ఏ బి స్విచ్ పనులు జరుగుతు న్నందున విద్యుత్ సరఫరా బుధవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు రా మన్న పేట ట్రాన్స్ కో ఏ ఈ శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో తెలిపారు. దీని వలన సబ్ స్టేషన్ పరిధిలో గల ఓబులాపూర్ , ఒడ్డెర కాలనీ గ్రా మాలకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

## డ్రైన్ సమస్య పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ప్రజాపక్షం / జమ్మికుంట : జమ్మికుంట పట్టణ పరిధిలోని 28వ వా ర్డులో డ్రైనేజీ సమస్యతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ ఒగ్గు రమేష్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా మంగళవారం ము న్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కమిషనర్ గుట్టల మల్లికార్జున్ స్వామితో కలిసి స్థానికి శిశుమందిర్ పాఠశాల నుంచి బద్రి షాప్ సెంటర్ వరకు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ ్బందులను తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో కొత్త డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు తలెత్తకుండా చూస్తామని అన్నారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ బాటిల్స్, కవర్స్, ఇతర వస్తువులు డ్రైనేజీలో పడేయకుండా చెత్త డబ్బాలలో వేసి మున్సిపల్ సిబ్బందికి అంది ంచా లని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శీలం శ్రీనివాస బోళ్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో ఉద్యోగ అవకాశాలు

### ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM) ద్వారా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (దుబాయ్) లో వివిధ ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నట్లు పెద్దపల్లి జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రిక్రూట్‌మెంట్‌ను తెలంగాణ ప్రభుత్వ కార్మిక,ఉపాధి,శిక్షణ,ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న రిజి స్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తున్నారు.యు.ఏ.ఇ లో టైల్ మేసన్స్, షట్టరింగ్ కార్పెంటర్, ఆర్‌సిసి వర్కర్, స్టీల్ ఫిక్సర్, స్కాఫోల్డర్, జనరల్ హెల్పర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు అవసర మని పేర్కొన్నారు.టెక్నికల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు AED 1453 (సుమారు INR 37,800/) జీతం, ఫుడ్ అలవెన్స్, అటెం డెన్స్ బోనస్ కల్పించబడుతుందని, జనరల్ హెల్పర్ పోస్టులకు AED 1200 (సుమారు INR 31,200/) జీతం అందించబడుతుందని ,అభ్యర్థులకు కనీసం 1 సంవత్సరం అనుభవం ఉండాలి ఫ్రెషర్స్ కూ డా జనరల్ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలని, కంపెనీ వారే వసతి, రవాణా సదుపాయాలను కల్పిస్తారని, ప్రారంభ ఒప్పంద కాలం (కాంట్రాక్ట్) 2 సంవత్సరాలు ఉంటుందని,ఆసక్తి గల అభ్య ర్థులు తమ నవీకరించిన రెజ్యూమేను tomco m.resume @gmail.com కు పంపాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ www.tomcom.telangana.gov.in ని సంద ర్శించవచ్చని, 8328602231, 9440050951 , 9440051452 ఫోన్ నంబర్ల నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కామారెడ్డి రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు




**ప్రజాపక్షం/పిట్లం:** కామారెడ్డి జిల్లా రాజకీయ వేదికపై జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారారు. ప్రజా సమస్యలపై ఆయన తీసుకుంటున్న స్పష్టమైన వైఖరి ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న తీరు, నాయకత్వ నైపుణ్యం జిల్లా రాజకీయాల్లో ప్రత్యేక చర్చకు దారితీస్తుంది. ప్రజలతో నేరుగా మమేకమవుతూ ప్రతీ అంశంపై స్పందిస్తున్న ఎమ్మెల్యే శైలి, ఎమ్మెల్యే ప్రత్యేక ఇంటర్వ్యూల కొరకు చుట్టుముట్టడం ఆయనకు ప్రజాధరణకు నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న రాజకీయ చర్చలన్నీ ఎమ్మెల్యే చుట్టూనే తిరుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతుంది. ప్రజా జ సమస్యల పరిష్కారంపై ఆయన చూపిస్తున్న చొరవ, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర ప్రజలతో నిరంతర అనుబంధం ఆయన గుర్తింపును తీసుకువస్తున్నాయని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సింగరేణి ఏర్పాట్లు

**ప్రజాపక్షం / మందమర్రి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో జూన్ 2న 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. మందమర్రి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్స్‌లో జరగనున్న మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ స్ఫూర్తిని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. వేడుకల సందర్భంగా ఫుడ్ స్టాల్స్‌తో పాటు ఇతర వ్యాపార, ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి గల వ్యక్తులు, వ్యాపారులు, సంస్థలకు సింగరేణి యాజమాన్యం ఆహ్వానం పలికింది. స్టాల్స్ ఏర్పాటు చేయదలచిన వారు ఈ నెల 28 నుండి 30 వరకు మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో తమ పేరు, స్టాల్ వివరాలు నమోదు చేసుకుని టోకెన్ పొందాల్సి ఉంటుందని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు 7013359316, 8688150431 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే ఈ వేడుకల్లో సింగరేణి ఉద్యోగులు, అధికారులు, కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి యాజమాన్యం కోరింది.



## హెడ్ కానిస్టేబుల్ బాపూరావు మృతదేహానికి ఎస్‌పి నివాళి

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్:** రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ జాడి బాపూరావు భౌతిక కాయానికి కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నితికా పంత్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. వాంకిడి మండలం బంబారా గ్రామానికి చెందిన బాపూరావు (రెబ్బెన పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, 1993 బ్యాచ్) సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, మంగళవారం ఆయన స్వగ్రామంలో ఎస్‌పి నివాళులు అర్పించారు. బాపూరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయం కింద 30 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసి, ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు



పోలీస్ సూపరింటెండెంట్ చిత్తరంజన్, ఆసిఫాబాద్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు వేణుగోపాల్, శ్రీనివాస్, మూర్తి, సంజయ్, సబ్ ఇన్స్పెక్టర్స్ వెంకటకృష్ణ, మహేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదో రోజుకు చేరిన విఓఎల సమ్మె

**ప్రజాపక్షం / రెబ్బన:** విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ల నిరవధిక సమ్మె ఐదో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మంగళవారం మండల రెవెన్యూ అధికారి సూర్య ప్రకాష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా గ్రామాల్లో ప్రభుత్వానికి వెన్నెముకలా నిలబడి, మహిళా సంఘాలను బతికిస్తున్న 18,000 మంది విఓఎలకు నెలకు 5,000 రూపాయలు ఇచ్చి ప్రభుత్వం వెక్కిరించడం వెట్టిచాకిరి, దోపిడీ కిందకే వస్తుందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఓఎలకు కనీస వేతనంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఇప్పటివరకు విఓఎల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత్యంతరం లేకనే వీవోఏలు నిరవధిక సమ్మెలోకి వెళ్లారని, దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని పేర్కొ



న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీవోఏ రాష్ట్ర నాయకత్వాన్ని పిలిచి మాట్లాడాలని, లేని పక్షంలో భవిష్యత్తు ఆందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనం లేకుండా మహిళలతో వెట్టిచాకిరి చేయించుకుంటూ అభివృద్ధి అని గొప్పలు చెప్పుకోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏ సంఘం జిల్లా అధ్యక్షుడు భీమేష్, తిరుపతి, కృష్ణ, ప్రభాకర్, శంకర్, సురేఖ, కవిత, రజిత, రాజేశ్వరి, శ్రీనివాస్, సులోచన, రవి, లింగన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

## చింతకుంటలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం.. గుడుంబా స్వాధీనం

**ప్రజాపక్షం / సిర్పూర్ (టి):** సిర్పూర్ (టి) మండలంలోని చింతకుంట గ్రామంలో మంగళవారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నితికా పంత్ ఆదేశాల మేరకు, కాగజ్ నగర్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వహిదుద్దీన్ సూచనలతో, కౌటాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో నిర్వహించిన తనిఖీలలో ముగ్గురు వ్యక్తుల వద్ద నుంచి సుమారు 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు, గుడుంబా తయారీకి వినియోగించే దాదాపు 500 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా



ఉండాలని, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టి) సబ్ ఇన్‌స్పెక్టర్ సాగర్, కౌటాల సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, చింతలమానేపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, బెజ్జూర్ పోలీస్ స్టేషన్ల సబ్ ఇన్‌స్పెక్టర్లు, సుమారు 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒసిపిలో పని వేళలు మార్చాలి

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** తీవ్రమైన ఎండలను దృష్టిలో ఉంచుకొని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పని వేళలలో మార్పులు చేయాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య మాట్లాడుతూ సింగరేణిలో ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్రమైన ఉష్ణోగ్రతల కారణంగా ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న కార్మికులు విధినిర్వహణ సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఉద్యోగుల ఆరోగ్యం, భద్రత, పని పరిస్థితులపై ప్రభావం చూపే అవకాశం ఉందని, యాజమాన్యం తక్షణమే కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యధిక వేడి సమయంలో కార్మికులు పనిచేయకుండా ఉండేందుకు షిఫ్ట్ సమయాలలో మార్పులు చేయాలన్నారు. అన్ని పని ప్రదేశాలలో చల్లని తాగునీరు సదుపాయం కల్పించడంతో పాటు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని పేర్కొన్నారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో కార్మికులకు తగిన విరామాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల షెడ్లు, విశ్రాంతి ఆశ్రయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, బ్రాంచ్ కోశాధికారి నాగభూషణం, అధికార ప్రతినిధి గండి సతీష్, సహాయ కార్యదర్శి నల్లపు సత్తయ్య, నాయకులు వెంకటరెడ్డి, పెద్దయ్య, మల్లెత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



**ప్రజాపక్షం/ నేరడిగొండ:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన 16 మంది అబ్ధిదారులకు రూ. 5,34,800 విలవైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. పేద ప్రజలకు అత్యవసర సమయంలో సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం బోథ్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, డైరెక్టర్లు రామోజీ నారాయణ, ఆత్రం నగేష్‌లను శాలువాలతో సత్కరించారు. నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యక్రమంలో పార్టీలో తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొడ్డు దత్తత్రి, మందుల రమేష్, తిత్రే నారాయణ్ సింగ్, అనుపట్ల సంజీవ్, బద్దం పోతారెడ్డి పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలి : సిర్ర దేవేందర్



**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ రూరల్:** సికిల్ సప్లై హమాలీ కార్మికులకు రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇప్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ తెలంగాణ సివిల్ సప్లై హహాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే అఫ్రోజ్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆర్. ఎస్. చిత్రును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిర్ర దేవేందర్ మాట్లాడుతూ.. హమాలీ కార్మికులకు ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల వేతనాలకు గాను కేవలం 22 శాతం మాత్రమే చెల్లించారన్నారు. రెండు నెలలకు పైగా రావాల్సిన 78 శాతం వేతన బకాయిలను వెంటనే ఇప్పించాలని కోరారు. దీనిపై అదనపు కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలోనే కార్మికులకు వేతనాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే సలీం పాల్గొన్నారు.

## పార్టీకి సమష్టి కృషి అవసరం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** కామారెడ్డి జిల్లా క్రిస్టల్ పాలస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ, జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఏ పదవి అయినా భవిష్యత్తుకు పునాది అన్నారు. పార్టీ పట్ల ప్రతీ ఒక్కరు గౌరవ భావంతో ఉండాలని, పార్టీ కొరకు కష్టపడి పనిచేసి మంచి పేరు తీసుకురావాలని నూతన సభ్యులకు పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పార్టీకి మంచి పేరు తీసుకురావడానికి అందరూ సమిష్టిగా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, నాయకులు పాల్గొన్నారు.



# జొన్న, మొక్కజొన్న వరిధాన్యం త్వరగా కొనుగోలు చేయాలి

### సిపిఎం డిమాండ్



**ప్రజాపక్షం / లోకేశ్వరం :** సిపిఐఎం పుస్పూర్ గ్రామ శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నాగెల్లి నర్సయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి పొనగంటి నరేష్ కుమార్ చింతకుంట శంకర్, పుస్పూర్ శాఖ కార్యదర్శి తిమ్మాపురం ముత్తన్న , బుల్లోళ్ళ ప్రసాద్, జాదవ్ కిషన్ పాల్గొన్నారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ మాట్లాడుతూ మొక్కజొన్న , జొన్న వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం కాలయాపన చేస్తూ రైతాంగానికి తీవ్ర నష్టం చేస్తుంది. అకాల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం జరగనుంది. నెలల తరబడి మార్కెట్లో, రోడ్లపై ధాన్యం ఉన్నందున, వర్షం పడితే ఎంత నష్టపోతామో అని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాని సిపిఎం డిమాండ్ చేస్తుంది.

# చింతలబోరి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



**ప్రజాపక్షం / భైంసా :** భైంసా మండలంలోని చింతలబోరి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 80 బైకులు, 01 ఆటో, 01 నాలుగు చక్రాల వాహనం సీజ్ చేయడం జరిగి, సంబంధిత రియలైజేషన్స్ విధించడం జరిగింది. ఏ.ఎస్పీ మాట్లాడుతూ సిసిటీవి కెమేరాల ఏర్పాటు వాటి ప్రాముఖ్యత, సైబర్ నేర మోసాలు, గంజాయి, మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్ వంటి సామాజిక దురాచారాలపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామాల్లో ఆస్తి సంబంధిత నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్య అవసరంపై కూడా వివరించారు. ఏ.ఎస్పీ, సి.ఐ. , ఎస్.ఐ. లు, పోలీస్ స్టేషన్ సిబ్బంది 10TGSP సిబ్బంది పాల్గొన్నారు.



# జన్నారంలో ఈదురు గాలుల భారీ వర్షం..

### చెట్లు కూలి రాకపోకలకు అంతరాయం



**ప్రజాపక్షం / జన్నారం:** జన్నారం మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. భారీ ఈదురు గాలులకు ప్రధాన రహదారిపై వేపచెట్టు విరిగి పడటంతో కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అకస్మాత్తుగా వాతావరణం మారిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జన్నారం వారాంతపు సంతలో వ్యాపారం చేస్తున్న వ్యాపారులు, కొనుగోలుదారులు ఉరుములు, మెరుపులకు భయపడి ఆందోళనకు గురయ్యారు. ప్రధాన రహదారులపై పలుచోట్ల భారీ వృక్షాలు నేలకొరగడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే జన్నారం సబ్ ఇన్‌స్పెక్టర్ జి. ఉదయ్ కిరణ్ తక్షణమే స్పందించి సిబ్బందితో కలిసి రోడ్డుపై పడిన చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. మండలంలోని పలుచోట్ల భారీ వర్షం కురిసినట్లు స్థానికులు తెలిపారు. వర్షంతో వాతావరణం చల్లబడగా, ప్రజలు కొంత ఊరట వ్యక్తం చేశారు. ఈ చెట్ల తొలగింపు చర్యల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంట అవశేషాలు కాల్చితే భూసారం క్షీణిస్తుంది

### వ్యవసాయ అధికారి కిరణ్మయి

**ప్రజాపక్షం / మందమర్రి:** పంట కోతల అనంతరం మిగిలే అవశేషాలను కాల్చడం మానుకోవాలని మందమర్రి మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి రైతులకు విజ్ఞప్తి చేశారు. వరి, మొక్కజొన్న, ప్రత్తి తదితర పంటల అవశేషాలను తగలబెట్టడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలగడంతో పాటు భూసార నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల గాలిలో కాలుష్యం అధికమై ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, నేలలో ఉండే సేంద్రియ పదార్థాలు, ఉపయోగకర సూక్ష్మ జీవులు నశించి భూమి సారవంతత తగ్గిపోతుందని పేర్కొన్నారు. దీనివల్ల నేల గట్టిపడి చౌడు భూమిగా మారే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా రోడ్లపై పొగమంచు ఏర్పడి ప్రమాదాలు సంభవించే అవకాశాలు పెరుగుతాయని హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలపడం, పశువుల మేతగా వినియోగించడం లేదా సేంద్రీయ ఎరువుల తయారీలో ఉపయోగించడం ద్వారా రైతులకు అనేక లాభాలు కలుగుతాయని సూచించారు. అవశేషాలను భూమిలో కలపడం వల్ల నేలలో సేంద్రియ కార్బన్ శాతం పెరిగి భూసారం మెరుగుపడటంతో పాటు సూక్ష్మ జీవుల సంఖ్య పెరిగి పంటల ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండటంతో నీటి వినియోగం తగ్గి, రసాయన ఎరువుల అవసరం కూడా కొంత మేర తగ్గుతుందని పేర్కొన్నారు. నేల మృదువుగా మారి వేర్ల పెరుగుదల బాగా జరుగుతుందని, తద్వారా పంట దిగుబడి, నాణ్యత పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు. గాలి కాలుష్యం నివారించబడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నేల ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉండి మొక్కల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని, సుస్థిర వ్యవసాయానికి ఇది ఉత్తమ పద్ధతిగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. కాబట్టి మండలంలోని రైతులంతా పంట అవశేషాలను కాల్చకుండా భూమి ఆరోగ్యాన్ని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వ్యవసాయ అధికారి కోరారు.

# పద్యకవి డాక్టర్ వెంకట్‌కు 'ప్రాశ్నిక సాహితీ సన్మానం'



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** నిర్మల్‌కు చెందిన ప్రముఖ పద్యకవి, ఉమ్మడి జిల్లాల సంస్కృత భాషా ప్రచార సమితీ అధ్యక్షులు డాక్టర్ బి.వెంకట్ హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక ఏకదిన సంపూర్ణ శతావధాన ప్రాశ్నిక సాహితీ సన్మానం, అందుకున్నారు. నేరెడ్‌మెట్‌లోని సెయింట్ మార్క్స్ హైస్కూల్లో దర్శనమ్ పత్రిక అవధాన విద్యా వికాస పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన 5వ అవధాన శిక్షణ శిబిర ముగింపు సభలో ఈ సన్మానం జరిగింది. శతావధానతిలక ఉప్పలధడియం, భరతశర్మ నిర్వహించిన ఏకదిన శతావధానంలో డాక్టర్ వెంకట్ దత్తపది అంశంలో ప్రాశ్నికునిగా వ్యవహరించారు. యువత మొబైల్ బానిస కాకుండా సంస్కృత, సంస్కృతి, సంస్కారం, సంస్కరణ అనే పదాలతో మంచి సందేశం ఇవ్వాలని ఆయన కోరారు. దర్శనమ్ సంపాదకులు మరుమాముల వెంకటరమణ శర్మ, దత్తాత్రేయ శర్మ, శతావధాని , పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ శర్మ తదితరుల చేతుల మీదుగా వెంకట్ సన్మానం పొందారు. శతావధాని భరతశర్మ 12 గంటల్లో 100 పద్యాలు పూరించి, అరగంటలో ధారణ చేసి చరిత్ర సృష్టించారని వెంకట్ కొనియాడారు. ఈ శిబిరానికి సహస్రావధానులు గరికపాటి నరసింహారావు, వద్దిపర్తి పద్మాకర్, మాడుగుల నాగఫణి శర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సన్మానం పొందిన డాక్టర్ వెంకట్‌ను జిల్లా కవులు, సాహితీవేత్తలు అభినందించారు.

# రైతును రాజును చేస్తారా.. ముష్టెత్తిస్తారా ?

### అధికారులపై మండిపడ్డ రైతులు

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** రైతును రాజును చేస్తామనే అధికారులు, నాయకులు కనీసం ముష్టి ఎత్తుకోకుండా చేస్తే చాలు అంటూ మండిపడ్డారు. రైతులు మంగళవారం మండలంలోని స్వర్ణ గ్రామంలో జొన్న, మొక్కజొన్న, వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ నిర్మల్ నుండి మహారాష్ట్ర ప్రధాన రోడ్డుపై బైఠాయించారు. దీంతో సుమారు గంటపాటు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి మొక్కజొన్న వరి ధాన్యాన్ని తీసుకువచ్చి నెల రోజులు గడుస్తున్నా కొనుగోల్లు జరపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దిక్కు అకాల వర్షాలతో పండించిన పంటను కాపాడుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నా నెల రోజుల నుండి ఒక్క అధికారి కూడా కేంద్రానికి వచ్చిపోయిన సందర్భాలు లేవు. కేంద్రానికి తీసుకొచ్చి నెల రోజులు గడుస్తోంది, ఇటు పంటను అమ్ముకోలేక, ఇటు అకాల వర్షాలతో కాపాడుకోలేక సమయం మొత్తం కేంద్రంలోని గడిచిపోతుందని మిగతా వ్యవసాయ పనులు ఇంకెప్పుడు ప్రారంభించాలని మండిపడ్డారు. రైతులు, రైతును రాజును చేస్తామని ప్రగల్బాలు పలికే ప్రభుత్వాలు , అధికారుల కనీసం ముష్టెత్తుకోనివ్వకుండా ఉంచితే చాలు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ విజయ్‌కాంత్‌రావు, స్వర్ణ గ్రామానికి చేరుకుని కొనుగోలు ప్రారంభిస్తామని భరోసా ఇవ్వడంతో ధర్నాను విరమించారు.



# విఓఎల సమస్యలపై ఎంఎల్‌సికి వినతి



**ప్రజాపక్షం / కౌటాల :** తెలంగాణ ఐకెపి విఓఎ జాయింట్ యాక్షన్ కమిటీ కౌటాల యూనియన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 9వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా స్థానిక సంస్థల ఉమ్మడి ఆదిలాబాద్ ఎంఎల్‌సి దండే విట్టల్‌కు వీవోఏల సమస్యలు, డిమాండ్లపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి సానుకూలంగా స్పందిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు ఏల్ములే దత్తు, ఉపాధ్యక్షులు రవి, పద్మ, కార్యదర్శులు మహేశ్వరి, ప్రతిభ, ఇందు, వీవోఏలు అశోక్, శంకర్, ముక్తేష్, భీమయ్య, దొండు, దేవాజీ, కొండయ్య, రమ్య, వంశీత, ఆనంద, శ్యామ్‌రావ్ పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు 20 నెలలుగా జీతాల్లేవ్



**ప్రజాపక్షం / సిర్పూర్ (టి):** సిర్పూర్ (టి) పంచాయతీ కార్మికులకు గత 20 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమని గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. సిర్పూర్ (టి)లో మంగళవారం నిర్వహించిన పంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్య ప్రసంగం చేశారు. వేతనాల చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న మండల, జిల్లా పంచాయతీ అధికారులపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీతాలు అందకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాలు తిండికి కూడా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిర్పూర్ (టి)లోనే ఇన్ని నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటం బాధాకరమన్నారు. జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేకపోయిందని విమర్శించారు. కనీసం కార్మికులకు ఇవ్వాల్సిన ఇన్సూరెన్స్ సదుపాయాలు, యూనిఫార్ములు, సబ్బులు, ఆయిల్, మాస్కులు, గ్లౌజులు వంటి సేఫ్టీ కిట్లు కూడా అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మేజర్ పంచాయతీ యూనియన్ అధ్యక్షుడు భార్గవ్, ఉపాధ్యక్షుడు నాగేష్, రాజమ్మ, రాజు, మారుతి, లక్ష్మి , శాంత, ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఐకి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం / బోథ్ :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం జిల్లా బీజేపి అధ్యక్షుడు పతంగి బ్రహ్మానందం ఆధ్వర్యంలో బోథ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గురుస్వామికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు మాట్లాడుతూ మోదీ పేరును ఉచ్చరించడానికి కూడా అర్హతలేని వ్యక్తులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేయడం సబబు కాదన్నారు. కాంగ్రెస్ నాయకులకు నిబద్దత ఉంటే ఇతర రాష్ట్రలలో పెట్రోల్ రేటు ఎంత ఉంది మన రాష్ట్రంలో ఎంత ఉంది రాష్ట్ర ప్రభుత్వం వేసే టాక్స్ ఎంత తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ప్రపంచ దేశాలు మోదీని మెచ్చుకుంటే గల్లీలో ఉన్న కాంగ్రెస్ నాయకులు విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండలాధ్యక్షుడు రవీందర్, మాజీ రైల్వే బోర్డు మెంబర్ జీవి రమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాజు, పలువురు బీజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూములకు దారి కల్పించండి.. రైతుల ఆవేదన



ప్రజాపక్షం/ఎడపల్లి: తమ వ్యవసాయ పొలాలకు వెళ్లే పురాతన దారిని కొందరు వ్యక్తులు కబ్జా చేశారని, దీనివల్ల సాగు పనులకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మంగల్పాహాడ్ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను కలిసి తమ సమస్యను వివరిస్తూ వినతి పత్రం అందచేశారు. మంగల్పాహాడ్, కుర్నాపల్లి గ్రామాల సరిహద్దులోని రాము కుంట నుంచి చెరువు కట్ట వరకు గతంలో రైతులు రాకపోకలు సాగించేందుకు స్పష్టమైన బాట ఉండేదని, అయితే రోడ్డు పక్కన పొలాలు ఉన్న కొందరు రైతులు కాలక్రమేణా ఆ దారిని చదును చేసి తమ భూముల్లో కలిపేసుకున్నారని బాధితులు ఆరోపించారు. దారి కబ్జాకు గురికావడంతో ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు, విత్తనాలు, ఎరువుల బస్తాలను పొలాల్లోకి తీసుకెళ్లడం దుర్భరంగా మారిందని రైతులు పేర్కొన్నారు.మంగల్పాహాడ్ గ్రామానికి చెందిన రైతులు చిన్న మల్లయ్య, బట్టు హన్మండ్లు, చిన్న గంగాధర్, నరేందర్, నాగేష్, అబ్బయ్య పాల్గొన్నారు.

## రైతులు అపోహలు, వదంతులు నమ్మవద్దు

### కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాపక్షం / నస్పూర్ : వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు అసత్య ఆరోపణలతో కలిగించే అపోహలు, వదంతులను రైతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా అధికార యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీల కొరత, కొనుగోళ్లు పూర్తిస్థాయిలో నిలిచిపోయిన పరిస్థితి లేదని, అవసరానికి అనుగుణంగా లారీలు, హమాలీలు, గోనె సంచులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం జిల్లాలో దాదాపు 1 లక్ష 50 వేల నుండి 1 లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుండగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 1 లక్ష 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు. మిగిలిన ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియను 10 నుండి 12 రోజులలో పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళుతున్నామని, గతంతో పోలిస్తే ఈసారి కొనుగోలు, రవాణా ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ, పౌరసరఫరాలు, స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ శాఖల అధికారులు నిరంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమానికి జిల్లా అధికార యంత్రాంగం కట్టుబడి ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం చేసే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు.

## నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టులో నిండి ఉన్న పూడికను తీయాలి

### సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టులో నిండి ఉన్న పూడికను తీసివేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కు సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టును కాపాడాలని ఇది ఒక చారిత్రాత్మక నిర్మాణం అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్వహణపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సాధించాలని తెలిపారు. దశబ్దాల చరిత్ర ఉన్న ప్రాజెక్టుకు సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుతుందని దీనివల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. గతంలో వచ్చిన భారీ వరదలకు ప్రాజెక్టు కింది భాగంలో ఉన్న ఆప్రాన్ పూర్తిగా కొట్టుకుపోయిందని దీని వల్ల ప్రాజెక్టు పునాదులకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని, యుద్ధ ప్రాతిపదికన అత్యంత పటిష్టంగా నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు.2.2 టిఎంసి ల సామర్థ్యం గల మానేరు దశాబ్దాలుగా కురుస్తున్న వర్షాల వల్ల మట్టి, ఇసుక కూరుకుపోయి ఒక టీఎంసీ నీరు నిల్వ ఉండే విధంగా మారిందని, 1.2 టీఎంసీల పూడిక మానేరులో ఆక్రమించిందని ఆ పూడికను వెంటనే తీయించాలని డిమాండ్ చేశారు. కాలువలు సరిగా లేక పోవడం వల్ల చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదని పేర్కొన్నారు.

# నిప్పు పెడితే రూ. 5వేల జరిమానా

### వ్యవసాయ శాఖ కఠిన హెచ్చరిక

### పంట అవశేషాల దహనం..

### రైతులకు ప్రాణ సంకటం



ప్రజాపక్షం/ఎడపల్లి: పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలిన చెత్తను, వరి కొయ్యలను తగులబెట్టే సంప్రదాయం రైతులకు శాపంగా మారుతోంది. దీనివల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా, రైతులు తమ ప్రాణాలను కూడా కోల్పోతున్నారు. ఈ పరిస్థితిని అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కఠిన నిబంధనలను అమల్లోకి తెచ్చింది. బహిరంగంగా పంట వ్యర్థాలను తగులబెడితే రూ. 5వేల జరిమానా విధిస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు బి.గోపి హెచ్చరించారు.

### ప్రమాదకరంగా మారుతున్న మంటలు...

ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని సంఘటనలు రైతాంగాన్ని కలవరపెడుతున్నాయి. భూపాల పల్లి జిల్లా రేపాకపల్లెలో వరి కొయ్యలకు నిప్పు పెట్టిన క్రమంలో రైతు చాగర్ల చంద్రమౌళి(62) ప్రమాదవశాత్తు అదే మంటల్లో చిక్కుకొని సజీవదహనమయ్యారు. భర్త మరణం ఆ పొగ వల్ల కలిగిన అస్వస్థతతో ఆయన భార్య భాగ్యమ్మ కూడా ఆస్పత్రిలో మరణించడం ఒకే కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. అటు మహబూబాద్ జిల్లాలో సుమారు 250క్వింటాళ్ల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి కావడంతో రైతులు భారీగా నష్టపోయారు.

### భూసారంపై తీవ్ర ప్రభావం..

పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై వ్యవసాయ శాఖ అధికారులు వివరిస్తూ... మంటల వేడికి నేలలోని నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి కీలక పోషకాలు నశిస్తాయని, భూమికి మేలు చేసే వానపాములు, సూక్ష్మ జీవులు వంటి మిత్ర పురుగులు చనిపోయి భూమి నిస్సారమవుతుందని, పంటల్లో మంటలతో వెలువడే దట్టమైన పొగ వల్ల గాలి కలుష్యమై ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు వస్తాయని అధికారులు పేర్కొంటున్నారు. దీనిని నివారించేందుకు పంట పొలాల్లో వ్యర్థాలను కాల్చడానికి బదులుగా ఆధునిక యంత్రాలను వాడాలని ప్రభుత్వం కోరుతోంది. రోటావేటర్ లేదా శ్రేడర్ వంటి యంత్రాలతో వ్యర్థాలను చిన్న ముక్కలుగా చేసి భూమిలోనే కలియదున్నాలని, లేదా వ్యర్థాలను ఒకచోట చేర్చి సేంద్రియ ఎరువుగా మార్చుకోవడం ద్వారా భూమికి బలాన్ని చేకూర్చవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. వరి గడ్డి వంటి వ్యర్థాలను పశువుల మేతగా ఉపయోగించుకోవాలి. అవగాహన లేక చేసే చిన్న తప్పు రైతుల ప్రాణాలను బలిగొంటుంది. ప్రభుత్వం విధించే జరిమానాలా కోసం కాకపోయినా, భూతల్లి ఆరోగ్యం కోసం, తమ ప్రాణ రక్షణ కోసం రైతులు ఈ అలవాటును మానుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉంది.

# ఎడపల్లిలో వీధి కుక్కల బీభత్సం..

### ముగ్గురిపై దాడి, తీవ్ర గాయాలు,భయాందోళనలో గ్రామస్తులు

### చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కి వినతి



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న కుక్కల బెడదతో గ్రామస్తులు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. తాజాగా మంగళవారం ఉదయం స్థానిక రైతు వేదిక సమీపంలో వీధి కుక్కలు గుంపులుగా చేరి ముగ్గురిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. స్థానిక రైతు వేదికలో స్వీపర్‌గా పనిచేస్తున్న లక్ష్మి అనే మహిళా మంగళవారం ఉదయం యథావిధిగా విధులకు హాజరయ్యారు. ఈ సమయంలో అక్కడే మాటు వేసిన కుక్కల గుంపు ఆమెపై ఒక్కసారిగా దాడికి దిగింది. ఆమెను కాపాడబోయిన మరో ఇద్దరిపై కూడా కుక్కలు విరుచుకుపడ్డాయి. ఈ దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల అరుపులు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకొని కుక్కలను తరిమి కొట్టారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గత కొంతకాలంగా రైతు వేదిక పరిసర ప్రాంతాల్లో కుక్కల సంచారం విపరీతంగా పెరిగిందని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ పాదచారులను, వాహనదారులను వెంటాడుతున్నాయి. మహిళలు, వృద్ధులు చిన్న పిల్లలు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. కుక్కల సమస్యపై గతంలో ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉందని, చిన్న పిల్లలు బయట ఆడుకోవాలంటేనే భయపడిపోతున్నారని పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని స్థానిక గ్రామస్తుడు న్యావానంది శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు వినతి పత్రం అందచేశారు. గ్రామంలో కుక్కల బెడదను అరికట్టి, ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తక్షణమే జిపి యంత్రాంగం స్పందించి కుక్కలను పట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మహిళ సాధికారతే లక్ష్యం

ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ : మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని మెండోరా గ్రామంలో ఉపాధిహామీ 10 లక్షలతో మంజూరైన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి మంగళవారం ఎంపీడీఓ సంతోష్‌కుమార్ భూమి పూజ చేసి ప్రారంభించగా సర్పంచ్ లక్ష్మీ రమేష్ మాట్లాడారు. సమాఖ్య భవనానికి నిధులు మంజూరు చేయించిన బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే లక్ష్యంతో వివిధ స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌గౌడ్, శేఖర్, వార్డు సభ్యులు సంతోష్, షఫీ, బాలరాజు, రాము, అభిలాష్, నారాయణ, సత్యం, నరేందర్, లింబన్న, రఘు, ప్రశాంత్,భోజన్న, సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం



ప్రజాపక్షం/భీమ్‌గల్ : వారాహి అకాడమీ భీమ్‌గల్ టీజీఆర్‌జేసీ, పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్షల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో రికార్డు సృష్టించింది. టీజీఆర్‌జేసిలో కర్నాల శ్రీవర్ధన్ రాష్ట్రస్థాయిలో 86వ ర్యాంకును, ఈర్ల రిశాంత్ రాష్ట్రస్థాయిలో 445 వ ర్యాంకును సాధించారు. అదేవిధంగా పాలీసెట్ ఎగ్జామ్‌లో కర్నాల శ్రీవర్ధన్ రాష్ట్రస్థాయి 1265వ ర్యాంకు, నందితశ్రీ రాష్ట్రస్థాయిలో 2719 వ ర్యాంకును సాధించారు. ఈ సందర్భంగా భీమ్‌గల్ మున్సిపాలిటీ చైర్మన్ బోదిరె నాగమణి స్వామి, వైస్‌చైర్మన్ లత నర్సయ్యలు విద్యార్థులను సన్మానించి అభినందించారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి.. సర్పంచ్ కందగట్ల రాంచందర్

### ఎడపల్లిలో జూన్ 5 నుంచి మేకల సంత ప్రారంభం

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో త్వరలో భారీ మేకల సంత ప్రారంభం కానుంది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ సంత నిర్వహణకు అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కందగట్ల రాంచందర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బోధన్‌నిజామాబాద్ ప్రధాన రహదారి పక్కన ఉన్న వారంతపు సంత ప్రాంగణంలోనే ఈ మేకల సంతను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జూన్ 5వ తేదిన ఈ సంత అట్టహాసంగా ప్రారంభం కానుందని, ఆ తరువాత నుంచి ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా నిర్వహించబడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేకల సంత ద్వారా పంచాయతీకి అదనపు ఆదాయం సమకూరుతుందని, ఆ నిధులతో గ్రామాన్ని మరిన్ని రంగాల్లో అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ మేకల సంత బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారిపై ఉండటంతో మేకలు, గొర్రెల రవాణాకు అత్యంత సౌకర్యవంతంగా ఉంటుందని, జిల్లాలోని గొర్రెలు, మేకల పెంపకం దారులు, వ్యాపారులు, కొనుగోలు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మేకల సంత ఏర్పాటుకు సహకరించిన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, స్థానిక శాసన సభ్యులు , ప్రభుత్వ ముఖ్య సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి మండల అభివృద్ధి అధికారులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్, ఉప సర్పంచ్ గంగాధర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

